వైభవంగా శ్రీవారి చక్రస్నానం



పుణ్యనదీ జలాల్లో వేంకటేశ్వర స్వామి, శంఖువు, చక్రాలకు చక్రస్నానం జరిపిస్తున్న అర్చకులు



పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్ తదితరులు

మల్కాపురం: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రకాష్‌నగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. త్రయోదశిని పురస్కరించుకుని పుణ్య నదుల నుంచి సేకరించిన జలాలలో వేంకటేశ్వర స్వామి, శంఖు, చక్రాలకు అర్చకులు చక్రస్నానం జరిపించారు. అనంతరం ఆ నదీజలాలను భక్తులపై జల్లారు. పారిశ్రామిక ప్రాంతంలో నలుమూలల నుంచి వందలాదిగా వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్ స్వామిని దర్శించుకుని, పూజలు చేశారు. కార్యక్రమంలో 40,60,62 వార్డుల కార్పొరేటర్లు గుండపు నాగేశ్వరరావు, పి.వి.సురేష్, బల్ల లక్ష్మణరావు, నాయకులు భీశెట్టి గణేష్, పీలా అనంత్‌కుమార్, పూండి మల్లేశ్వరరావు, గౌరీ సేవా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ మందిరం నూతన పాలక వర్గం ఎన్నిక



పాలక వర్గ సభ్యులను అభినందిస్తున్న గ్రామపెద్దలు

కంచరపాలెం: జీవీఎంసీ 56వ వార్డు గొల్లకంచరపాలెం శ్రీకృష్ణ మందిరం నూతన పాలక వర్గ ఎన్నికలు శనివారం ఎన్నికల కమిషనర్ యలమంచిలి వెంకటఅప్పారావు నేతృత్వంలో నిర్వహించారు. ఆలయ గౌరవ చైర్మన్‌గా సర్వసిద్ది ఉమామహేశ్వరరావు, నూతన అధ్యక్షుడిగా పల్లా ఎర్నికుమార్, ఉపాధ్యక్షుడిగా కొయ్య శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా కొయ్య జగదీష్, సహాయ కార్యదర్శిగా నైదాన సురేష్, కోశాధికారులుగా నమ్మి జ్యోతి వెంకట సాయిశంకర్, నమ్మి నాగసురేష్, నమ్మి శశికుమార్, భజన మండలి ఆర్గనైజర్లుగా నమ్మి వెంకటరావు, పల్లా వెంకటరావు ఎన్నికయ్యారు. నూతన పాలక వర్గ సభ్యులను గ్రామ పెద్దలు అభినందించారు.

సందడిగా సంక్రాంతి సంబరాలు



భోగి మంటను వెలిగిస్తున్న చైతన్య

గోపాలపట్నం: నరవలోని బెహరా విద్యా సంస్థల్లో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. బెహరా విద్యా సంస్థల సెక్రటరీ డాక్టర్ బెహరావిజయ చైతన్య పాల్గొని భోగి మంట వెలిగించి సంబరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌పట్నాయక్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ హిందుమతి, వరలక్ష్మి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు 'మళ్ల' పరామర్శ



ఉద్దా భాస్కర్ యోగ క్షేమాలను తెలుసుకుంటున్న మళ్ల విజయప్రసాద్

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలో వైఎస్సార్‌సీపీకి చెందిన పలువురు సీనియర్ కార్యకర్తలను పార్టీ పశ్చిమ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్ పరామర్శించారు. వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల యోగక్షేమాలపై ఆరా తీశారు. తొలుత ప్రకాష్‌నగర్ వద్ద గల మాటూరి చిన్నారావు ఇంటికి వెళ్లి ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.అనారోగ్యం కారణంగా మాటూరి చిన్నారావు ఇంటి వద్దే ఉంటూ చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న విజయప్రసాద్ ఆయన్ను పరామర్శించి, పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. అనంతరం 60వ వార్డులో పార్టీ సీనియర్ నాయకుడు ఉద్దా భాస్కర్‌రావు, భూపతిరావు గృహాలకు వెళ్లి, వారిని పరామర్శించి, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. 59వ వార్డులో నివాసం ఉంటున్న నర్సింగ్ యాదవ్ మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మల్కాపురంలో నిర్వహించిన టీడీపీ సీనియర్ నాయకుడు చింతలపూడి సత్యనారాయణ సంతాపసభలో పాల్గొన్నారు. ఆయన వెంట కార్పొరేటర్లు పి.వి.సురేష్, గుండపు నాగేశ్వరరావు, బల్లా లక్ష్మణరావు, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అనీల్ కుమార్, మాజీ కార్పొరేటర్ పిల్లా కన్నబాబు, 59వ వార్డు పార్టీ అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ, పార్టీ నాయకులు బాకీ శ్యామ్‌కుమార్‌రెడ్డి, పూండి మల్లేశ్వరరావు, పి. అనంత్‌కుమార్, బుజ్జి, ఎం.పెంటారావు, భీశెట్టి గణేష్ తదితరులున్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ చిన్నా

సింధియా: జీవీఎంసీ 63వ వార్డు క్రాంతినగర్‌లో సుమారు రూ.15 లక్షల జీవీఎంసీ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శనివారం వార్డు కార్పొరేటర్ గల్లా చిన్నా శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాయకులు జెర్రిపోతుల నర్సింగరావు, గూడెల కృష్ణ, బాబూరావు, శ్యామ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు



షటిల్ విజేతలను అభినందిస్తున్న క్రీడాకారులు

మల్కాపురం: ఇటీవల గుల్లలపాలెం మైదానంలో నిర్వహించి షటిల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విజేతలైన ప్రేమ్,రవితేజ,నాగిరెడ్డిని అభినందించారు.భవిష్యత్తులో రాణించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మజ్జి రమేష్,కోటి,మన్మథరావు, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

క్యాన్సర్ నివారణ సాధ్యమే..

- డాక్టర్ రవిశంకర్

ప్రముఖ అంకాలజిస్ట్, ఒమేగా క్యాన్సర్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్

క్యాన్సర్‌ను ఎలా నివారించవచ్చును? క్యాన్సర్ ప్రాణం తీసే మహమ్మారి. కాబట్టే తొలి రెండు దశల్లోనే దీన్ని గుర్తించాలి. మూడు, నాలుగో దశలకు వెళ్లిందంటే ప్రాణాలకు రిస్క్ తెచ్చుకున్నట్లు అవుతుంది. ముఖ్యంగా నాలుగో దశకు మహమ్మారి విస్తరిస్తే దాన్నుంచి బయటపడటం చాలా కష్టమని క్యాన్సర్ డే సందర్భంగా డా॥ రవిశంకర్ గారు తెలియజేశారు.

లంగ్ క్యాన్సర్ అంటే ఏమిటి? ఊపిరితిత్తులలో నియంత్రణ లేని కణితులు ఏర్పడినప్పుడు దానిని ఊపిరితిత్తుల క్యాన్సర్ అంటారు. పురుషుల్లో పొగాకు ఉత్పత్తులు, మద్యం సేవించిన వారిలో కేన్సర్ ఎక్కువగా చూస్తాం. ముఖ్యంగా నోరు, గొంతు, నాలుక, దవడకు సంబంధించిన కేన్సర్ కేసులు ఎక్కువ. ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు సిగరెట్ తాగడం మొదటి కారణం. ఊపిరితిత్తుల క్యాన్సర్ యొక్క కుటుంబ చరిత్రను కలిగి ఉండటం వలన కూడా సంభవించవచ్చు. ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించి శస్త్రచికిత్స చేయగలిగితే 90శాతం, రెండో దశలో 70 శాతం వరకూ నయం చేయొచ్చని వైద్యులు అంటున్నారు. విడవకుండా దగ్గు, శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది, కఫంలో రక్తం పడటం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, గొంతు బొంగురు పోవటం, ముద్ద మింగడంలో ఇబ్బంది, ఆయాసం, బ్రాంకైటిస్, న్యుమోనియా, జ్వరం, నిస్సత్తువ, కామెర్లు, తలనొప్పి -వాంతి, నాడీ సమస్యలు లాంటి లక్షణాలు ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్నవారిలో కనిపిస్తాయి. నాన్-స్మాల్ సెల్ ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్న వ్యక్తులు శస్త్రచికిత్స, కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, టార్గెటెడ్ థెరపీ లేదా ఈ చికిత్సల కలయికతో చికిత్స చేయవచ్చు. తొలి దశలో గుర్తిస్తే చికిత్స సులభతరం అవుతుంది. పూర్తిగా నివారించవచ్చును. శస్త్ర చికిత్స, రేడియో థెరపీ, కిమోథెరపీ, టార్గెటెడ్ థెరపీ మొదలగు చికిత్సా విధానాలు ఉపయోగించి పూర్తిగా విముక్తి పొందవచ్చు.

ప్రోస్టేట్ క్యాన్సర్ అంటే ఏమిటి? ప్రోస్టేట్ క్యాన్సర్ అనేది ప్రోస్టేట్‌లో వచ్చే క్యాన్సర్. ప్రోస్టేట్ అనేది మగవారిలో ఒక చిన్న వాల్‌నట్ ఆకారపు గ్రంథి, ఇది స్పెర్మ్‌ను పోషించే మరియు రవాణా చేసే సెమినల్ ద్రవాన్ని ఉత్పత్తి చేస్తుంది. అనేక ప్రోస్టేట్ క్యాన్సర్లు నెమ్మదిగా పెరుగుతాయి మరియు ప్రోస్టేట్ గ్రంథికి పరిమితం చేయబడతాయి. కొన్ని రకాలు దూకుడుగా ఉంటాయి మరియు త్వరగా వ్యాప్తి చెందుతాయి. ప్రారంభ రోగ నిర్ధారణ మరియు చికిత్సతో ప్రోస్టేట్ క్యాన్సర్ తరచుగా చాలా నయం అవుతుంది. ప్రోస్టేట్ గ్లాండ్ అనేది బ్లాడర్, యురెత్రాకు దగ్గరగా ఉంటుంది. దాంతో ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చినప్పుడు యూరినరీకు సంబంధించిన లక్షణాలను ఎక్కువగా ఎదుర్కొంటారు. ప్రాథమిక స్థాయిలో ఉన్న వారికి సీరమ్ PSA టెస్ట్ (రక్త పరీక్ష) ద్వారా వ్యాధి తొలి దశను గుర్తించవచ్చును, వ్యాధి తీవ్రతను కూడా నిర్థారించవచ్చును. లక్షణాలు : యూరినేషన్ సమయంలో ఇబ్బంది, లేక నొప్పిని ఎదుర్కోవడం, యూరినేషన్ సమయంలో మంట, నొప్పి మొదలగు ఇబ్బందులు ఎదుర్కోవడం, రాత్రి సమయంలో ఎక్కువ సార్లు యూరిన్ రావడం, యూరిన్ ఇన్ఫెక్షన్, యూరిన్‌లో రక్తం రావడం, సెమెన్‌లో రక్తం రావడం, బ్లాడర్ కంట్రోల్‌లో లేకపోవడం, ఎజాక్యులేషన్ అప్పుడు నొప్పి కలగడం, ఎరెక్టైల్ డిస్ఫంక్షన్ వంటి లక్షణాలు ఎక్కువగా ఉంటాయి.

మహిళల్లో రొమ్ము క్యాన్సర్ : రొమ్ము క్యాన్సర్ అనేది ఒక వ్యాధి. దీనిలో రొమ్ములోని కణాలు నియంత్రణ లేకుండా పెరుగుతాయి. వివిధ రకాల రొమ్ము క్యాన్సర్లు ఉన్నాయి. రొమ్ము క్యాన్సర్ రకం రొమ్ములోని ఏ కణాలు క్యాన్సర్‌గా మారుతుందో దానిపై ఆధారపడి ఉంటుంది. రొమ్ము మూడు ప్రధాన భాగాలతో రూపొందించబడింది. లోబుల్స్, నాళాలు మరియు బంధన కణజాలం. లోబుల్స్ అంటే పాలను ఉత్పత్తి చేసే గ్రంథులు, నాళాలు చనుమొనకు పాలను తీసుకువెళ్లే గొట్టాలు. బంధన కణజాలం ప్రతిదానిని చుట్టుముడుతుంది మరియు కలిగి ఉంటుంది. చాలా రొమ్ము క్యాన్సర్లు నాళాలు లేదా లోబుల్స్‌లో ప్రారంభమవుతాయి. రొమ్ము క్యాన్సర్ రక్త నాళాలు మరియు శోషరస నాళాల ద్వారా రొమ్ము వెలుపల వ్యాపిస్తుంది. రొమ్ము క్యాన్సర్ శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించినప్పుడు, అది మెటాస్టాసైజ్ చేయబడిందని చెబుతారు.

రొమ్ము క్యాన్సర్ సంకేతాలు : రొమ్ము లేదా అండర్ ఆర్మ్ (చంక)లో కొత్త గడ్డ, రొమ్ము భాగం గట్టిపడటం లేదా వాపు, రొమ్ము చర్మం చికాకు లేదా డింప్లింగ్, చనుమొన ప్రాంతంలో లేదా రొమ్ములో ఎరుపు లేదా పొరలుగా ఉండే చర్మం, చనుమొనను లాగడం లేదా చనుమొన ప్రాంతంలో నొప్పి, రక్తంతో సహా తల్లిపాలు కాకుండా నిపుల్ డిశ్చార్జ్, రొమ్ము పరిమాణం లేదా ఆకృతిలో ఏదైనా మార్పు, రొమ్ములోని ఏదైనా ప్రాంతంలో నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. రొమ్ము క్యాన్సర్‌ను తేలిగ్గా గుర్తించవచ్చు. తమలో అంతకు ముందు కనిపించని గడ్డలు స్పర్శకు తెలుస్తున్నప్పుడు, అవి నొప్పిగా లేనప్పుడు మహిళలు వాటిని నిర్లక్ష్యం చేస్తుంటారు.

గర్భసంచి ముఖద్వార కేన్సర్: తెల్లబట్ట, ఎర్రబట్ట లేదా లైంగిక సంపర్కం తరువాత రక్తస్రావం జరుగును. వయసు పెరిగిన ఆడవారిలో, నెలసరులు ఆగిపోయిన వారిలో కొన్ని నెలలు లేదా ఏళ్ల తరువాత రక్తస్రావం చూస్తాం. ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు తగు పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ చేయించుకుంటే మంచిది. ఇటువంటి వ్యాధులకు సంబంధించిన లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించండి. సెల్: 9849128256. ADVT



డా॥ బి.రవిశంకర్ (అంకాలజిస్ట్)
MD (CMC Vellore) DNB (RT)
MRCP, ECMO (Med. Onc)
FESTRO (Rad Onc) PDCR, OCTT, MBA
Managing Director: OMEGA Hospitals

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



అభివృద్ధి పథంలో.. పశ్చిమ

- ప్రగతిపథంలో గోపాలపట్నం, ఎన్ఏడీ జంక్షన్ పోటాపోటీ
- ఎడ్యుకేషన్‌హబ్‌గా వృద్ధి
- కొలువుదీరుతున్న వస్త్ర, గృహోపకర, ఎలక్ట్రానిక్స్ దుకాణాలు
- విస్తరించిన రియల్ ఎస్టేట్
- శివారులో వెలసిన అపార్ట్ మెంట్లు, విల్లాలు

గోపాలపట్నం: పారిశ్రామిక ప్రాంతంగా గుర్తింపు పొందిన విశాఖపశ్చిమ నియోజకవర్గం వాణిజ్య రంగంలోనూ వృద్ధి చెందుతోంది. వివిధ సంస్థలు ఏర్పాటు కోవడంతో ఉపాధి అవకాశాలు పెరిగాయి. దీంతో వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఎన్ఏడీ, గోపాలపట్నం ప్రాంతాల్లో స్థిరపడ్డారు. జనాభా పెరగడంతో శివారులో రియల్ ఎస్టేట్‌వ్యాపారాలు ఊపందుకున్నాయి. విల్లాలు కూడా వస్తున్నాయి.

కళ కళ

గోపాలపట్నం పరిసర ప్రాంతాలైన విమాన్‌నగర్, పాత గోపాలపట్నం, కొత్తపాలెం, నరవ వెంకటాపురం, బంటాకాలనీ ప్రాంతాలన్నీ ఐదేళ్ల కిందట వరకూ అధ్వానంగా ఉండేవి. ఇప్పుడు పెద్ద భవనాలతో సుందరంగా కనిపిస్తున్నాయి. జనావాసాలు పెరగడంతో ప్రజల అవసరాలు తీర్చేందుకు వ్యాపార సంస్థలు వారి చెంతకు చేరాయి. దీంతో ఆ ప్రాంతాలు కళకళలాడుతున్నాయి.

ఎడ్యుకేషన్‌హబ్‌గా..

గోపాలపట్నం, ఎన్ఏడీ ప్రాంతాల్లో కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలు అధిక సంఖ్యలో ఏర్పాటయ్యాయి. శ్రీచైతన్య,నారాయణ, భాష్యం, ఎసెంట్, ఎన్ఆర్ఐ వంటి పలు సంస్థలు పోటీ పడుతున్నాయి. ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఎన్ఏడీ జంక్షన్‌లో పదుల సంఖ్యలో ఉన్నాయి. అలాగే ప్రైవేటు పాఠశాలలు ఎన్ఏడీ, గోపాలపట్నం ప్రాంతాల్లో సుమారు 100కు పైగా ఉన్నాయి.

శరవేగంగా విస్తరణ

నగరం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు జోరందుకున్నాయి. గోపాలపట్నం, ఎన్ఏడీ ప్రాంతాలు అటు షీలానగర్, ఇటు పెందుర్తి నరవ కలిసేవిధంగా విస్తరిస్తున్నాయి. భవిష్యత్తులో ఈ ప్రాంతాలన్నీ కలిసిపోనున్నాయి. ఇప్పటికే బీఆర్‌టీఎస్ రహదారి పొడవునా నివాస వ్యాపార సంస్థలు వాలాయి.


కొనుగోలు దారులతో రద్దీగా ఉన్న గోపాలపట్నం మెయిన్ రోడ్డు

వ్యాపార సంస్థల క్యూ

గోపాలపట్నంలో ప్రముఖ వ్యాపార సంస్థలు ప్రజల్ని ఆకట్టుకునేందుకు వచ్చాయి. సీఎంఆర్, లక్కీ, ఎస్ఆర్, ఖజానా, లలిత, వైభవ్, సోనో విజన్, బజాజ్ ఎల్రక్టానిక్స్, రిలయన్స్ డిజిటల్ వంటి పలు సంస్థలు ఇక్కడ దుకాణాలు ఏర్పాటు చేశాయి. ప్రజలు నగరంలోకి వెళ్లకుండా వారి అవసరాలు తీర్చి సమయాన్ని ఆదా చేస్తున్నామని వ్యాపారస్తులు చెబుతున్నారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని చెబుతున్నారు.


విస్తరించిన భవనాలు

తీరిన పలు సమస్యలు

కొత్తపాలెం రహదారి సమస్య తీరడంతో ఈ ప్రాంతం అభివృద్ధిలో పరుగుపెడుతోంది. బాజీ జంక్షన్ నుంచి పాతగోపాలపట్నం మీదుగా చంద్రనగర్‌కు వెళ్లేందుకు అండర్ పాస్‌వే వేయడం వల్ల మంచి ప్రయోజనం కలుగుతుందని చెబుతున్నారు. అలాగే జాతీయ రహదారి నుంచి లక్ష్మీనగర్ ఇందిరానగర్ మీదుగా సింహాచలం వెళ్లేరహదారికి కలిపే రోడ్డును 80 అడుగుల రహదారిగా అభివృద్ధి చేస్తే ఎంతో ప్రయోజనం ఉంటుందని స్థానికులు కోరుతున్నారు. అలాగే సింహాచలం భూసమస్య, మేహాద్రి గెడ్డ నిర్వాసితుకు ఇచ్చిన భూముల సమస్యలు పరిష్కారమైతే ఆయా పాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

చెంతనే సర్వం లభ్యం

గతంలో ఏ చిన్న వస్తువు కొనుగోలు చేయాలన్నా నగరంలోని జగదాంబ సెంటర్‌కే వెళ్లాల్సి వచ్చేది. కాని ఇప్పుడు అన్నీ గోపాలపట్నం, ఎన్ఏడీలోనే సమకూరుతున్నాయి.





జీవనశైలిలో మార్పుల వల్లే క్యాన్సర్



మహారాణిపేట : జీవన శైలిలో వచ్చిన మార్పులు వల్లే క్యాన్సర్ విజృంభిస్తోంది. కాలుష్య ప్రభావం, అలవాట్లు, వ్యసనాలు, జీవన శైలి, ఆహారపు అలవాట్లు, ధూమపానం, మద్యం వల్ల రోజురోజుకూ క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతోంది. ప్రకృతి పరంగా దొరికే ఆహారం లేకపోవడం, అర్బన్‌లో ఎక్కువగా జంక్ ఫుడ్‌కు అలవాటు పడుతుండడంతో పురుషులు, స్త్రీలు అన్న తేడా లేకుండా అందరూ క్యాన్సర్‌కు గురవుతున్నారు. స్త్రీలలో ఎక్కువగా రొమ్ము, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ బాధితులు పురుషులు కన్నా ఎక్కువగా ఉన్నారు. తగినంత వ్యాయమం లేకపోవడం, పొగాకు వినియోగం, ఖైనీ, ఆల్కహాల్ వినియోగం వల్ల లక్షలాది మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు. వ్యాయమం చేయడం, ఊబకాయాన్ని నివారించడం, జీవన శైలి మార్పులు ద్వారా క్యాన్సర్‌కు అడ్డుకట్ట వేయవచ్చు. భారత ప్రభుత్వ పథకం ఆయుస్మాన్ భారత్, రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ పథకంతో దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న వారందరికీ క్యాన్సర్ సంరక్షణను అందిస్తున్నారు. లంగ్ క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భసంచి ముఖ ద్వార క్యాన్సర్‌ను నయం చేయవచ్చు. తొలి దశలో గుర్తిస్తే ఎలాంటి క్యాన్సర్ అయినా నివారించవచ్చు. క్యాన్సర్ సోకిందని భయపడాల్సిన అవసరం లేదు. సకాలంలో గుర్తించి మందులు వాడి ఎంతో మంది క్యాన్సర్‌ను జయించారు.

– డాక్టర్ బెల్లాల రవిశంకర్, మేనేజింగ్ డైరెక్టర్, ఒమేగా క్యాన్సర్ ఆస్పత్రి

శ్రీకరం.. శుభకరం.. 'మీనాక్షి'

పెందుర్తి:

వేపగుంట–పినగాడి రహదారి చీమలాపల్లి వద్ద అత్యాధునిక సాంకేతికతో నిర్మించిన మీనాక్షి కన్వెన్షన్ పంక్షన్ హాల్ శుభకార్యాలకు నెలవుగా మారింది. ముఖ్యంగా ఎగువ మధ్య తరగతి, ఉన్నత వర్గాల శుభకార్యాలకు అనుగుణంగా విశాలంగా 'మీనాక్షి'ని రూపొందించారు. దాదాపు 200 కార్లు పార్కింగ్ చేసుకునే వీలున్న ఈ కన్వెన్షన్‌లో 3 వేల మంది అతిథులకు ఆతిథ్యం అందించే వెసులుబాటు ఉంది. శుభకార్యాలతో పాటు రాజకీయ, ఇతర సమావేశాలకు ఇక్కడ అనువుగా ఉంటుందని మీనాక్షి కన్వెన్షన్ ప్రతినిధి కృష్ణ కిరణ్ తెలిపారు.



పక్షులను, పర్యావరణాన్ని కాపాడుదాం





పక్షులను కాపాడి పర్యావరణ సమతుల్యానికి బాటలు వేద్దాం. ఈ మేరకు సత్వా నేచురల్స్ స్టోర్‌కు వచ్చే వినియోగదారులకు అవగాహన కల్పించి చైతన్యం తీసుకొస్తున్నాం. సెల్‌ఫోన్ టవర్స్ రేడియేషన్ వల్ల పక్షుల మనుగడకు ముప్పు ఏర్పడింది. అలాగే క్రిమి సంహారక మందులతో పంటలు పండించడంతో ఆ ఆహార గింజలు తిని చిన్నచిన్న కీటకాలు, పక్షులు మృత్యువాత పడుతున్నాయి. నగరీకరణలో భాగంగా చెట్లు నరికి బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడంతో పక్షుల గూళ్లు కట్టుకునే నివాస పరిస్థితులు తగ్గిపోయాయి. పక్షులు తమ జీవనాన్ని కొనసాగించే వాతావరణాన్ని కల్పించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. పక్షులకు ఆహారం, నీరు అందించి, ఇంటి ఆవరణలో వరి కంకులు, గూళ్లు అమర్చి పక్షులకు నివాసాన్ని కల్పించాలి. అంతరించిపోతున్న పిచ్చుకలు, పావురాలు, రామ చిలుకలు ఇతర పక్షులను కాపాడుకునేలా సత్వా నేచురల్స్ కృషి చేస్తోంది. రైతుల నుంచి వరి కంకులు సేకరించి అదే ధరకు తమ స్టోర్‌కు వచ్చే కస్టమర్లకు అందించి ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతున్నాం.

– వి.లక్ష్మీ తేజ, సత్వా నేచురల్స్, సీతమ్మధార.



జేఎస్ఆర్ సిల్క్స్‌లో ఆఫర్లకు విశేష ఆదరణ

సీతంపేట : జగదాంబ థియేటర్ కాంప్లెక్స్‌లో గల జేఎస్ఆర్ షాపింగ్‌మాల్‌లో ఆఫర్లకు విశేష ఆదరణ లభిస్తోంది. సంక్రాంతి పండగ సందర్భంగా అన్ని వస్త్రాలపై 50 శాతం వరకు డిస్కౌంట్ లభిస్తోంది. మెగా సేల్‌లో భాగంగా ఆధునిక, సంప్రదాయ వస్త్రాలు అందుబాటులో ఉన్నాయి. ఫ్యాన్సీ, డిజైనర్, సిల్క్, బెనారస్ చీరలు, చుడీదార్స్, డ్రెస్ మెటీరియల్, కుర్తీస్, లెహంగాస్, గాగ్రాస్, కిడ్స్, వెస్ట్రన్ వేర్ దుస్తులు షోరూంలో ఆకట్టుకుంటున్నాయి. కుర్తీస్ రూ.99ల నుంచి మొదలు కానుండగా, చీరలు రూ.149 నుంచి ధరల్లో లభిస్తున్నాయి. వెస్ట్రన్ వేర్ రూ.249, 4 దుప్పటాస్ రూ. 299, 4 సిల్క్ శారీస్ రూ.599, 4 కాటన్ శారీస్ రూ. 599ల నుంచి లభిస్తాయని షోరూం ప్రొప్రైటర్ వేగి జగదీష్‌కుమార్ తెలిపారు.











